క్లుప్తంగా

వినాయక చవితి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలను ఆదివారం తెలిపారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు లభించాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

రొంపిచర్లలో పారిశుద్ధ్య పనులు

రొంపిచర్ల: మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు ఆదివారం చేపట్టారు. ఈ నెల 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు నిర్వహించనున్న పారిశుద్ధ్య మాసోత్సవాల్లో భాగంగా గ్రామంలో గోగులపాడురోడ్డులోని ఇళ్ల ముందు సైడ్ కాలువలలో పూడిక తీత పనులు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ జయంతి



వినుకొండ(నూజెండ్ల): సామాజిక విప్లవ కారుడు, బహుజన ప్రవక్త, వైకోమ్ (నాస్తిక ఉద్యమ పితామహుడు) ఉద్యమనేత పెరియార్ రామస్వామి నాయకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు వినుకొండ రాంబాబు మాట్లాడుతూ అన్ని కులాల వారికి సమాన హక్కుల కోసం, సాంఘిక సమానత్వం దిశగా ఉద్యమాలు చేసిన వీరుడు పెరియార్ రామస్వామి నాయకర్ అని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నాగవంశీ, స్టీఫెన్‌బాబు, పూనూరి జాన్సన్, విజయ్‌కుమార్, నూనె వెంకటేష్, సంపెంగుల ప్రేమ్ అలెగ్జాండర్, పాలేటి ఇజ్రాయిల్, నూనె ఏసుబాబు పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై దాడి

చిలకలూరిపేట టౌన్: పట్టణ పరిధిలోని పురుషోత్తమపట్నం శివారులో కోడి పందేలపై అర్బన్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ మోహన్ తెలిపిన వివరాలు.. దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి నాలుగు పందెపు కోళ్లు, రూ.12,520 స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

బొప్పూడిలో..

చిలకలూరిపేటటౌన్: మండలంలోని బొప్పూడి పొలాలలో పేకాట స్థావరాలపై రూరల్ ఎస్ఐ ఎస్.రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాటాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వీరి నుంచి రూ.3,500 స్వాధీనం చేసుకున్నారు.

అంతర్‌జిల్లాల పోటీలకు ఎంపికైన అథ్లెట్స్‌కు అభినందనలు



చిలకలూరిపేట: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి చెప్పారు. ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీలు నిర్వహించనున్నారు. ఆదివారం విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు శ్రీలత, కల్యాణి, ప్రణీత, సత్య అరవింద్, పాల్‌రాజు, ప్రవీణ్, ఫేడిపాల్, వీరేంద్ర, అభిషేక్‌లు వివిధ విభాగాల్లో జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ సీఏఓ మాసిలామణి, స్కూల్ హెచ్‌ఎం కృపాదానం, పీఈటీలు రాజు, రాజేష్ పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల వ్యాధులపై అప్రమత్తత అవసరం

నకరికల్లు: ఊపిరితిత్తుల సమస్యలు దీర్ఘకాలిక వ్యాధిగా మారకముందే అప్రమత్తంగా వ్యవహరించాలని పల్మనాలజీ వైద్యనిపుణులు డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. నరసరావుపేట నంద్యాల హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని ఆర్‌ఎంపీ, పీఎంపై వైద్యులకు సీజనల్ వ్యాధులపై ఆదివారం నకరికల్లులో అవగాహన సదస్సు నిర్వహించారు. దుమ్ముతో కూడిన పనులు చేసేవారికి ఎలర్జీ, ఆస్తమా వచ్చే ప్రమాదముంటుందన్నారు. ఊపిరితిత్తులకు ఎలర్జీ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకుంటే సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. నంద్యాల హాస్పిటల్‌లో ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించే బ్రాంకో స్కోపి లాంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బ్రాంకోస్కోపి ద్వారా ఊపిరితిత్తులలో ఉంటే వ్యాధిమూలాలు గుర్తించడమే కాక కణుతులు తొలగించే సౌకర్యం ఉంటుందన్నారు. అనంతరం డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డిని ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కేరళ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


విఘ్నేశ్వరుడి పూజకు వేళాయె..



శ్రీరాంపురంలో పూజలందుకోనున్న బొజ్జ గణపయ్య



హెల్పింగ్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న దశావతార గణపతి



కాకుమాను బజారు పందిరిలో కొలువుదీరనున్న గణపయ్య

నరసరావుపేట ఈస్ట్: చవితి పూజలకు గణనాథులు కొలువుతీరారు. పట్టణంలోని పందిళ్లు సిద్ధమయ్యాయి. ప్రతి ప్రధాన కూడళ్లలో చవితి పందిళ్లను భక్తులు ఏర్పాటు చేశారు. ప్రధానంగా కాకుమాను బజారులో బంగారు వర్తకుల సంఘం, శ్రీరాంపురంలో మెడికల్ అసోసియేషన్, యంగ్‌స్టర్స్ హెల్పింగ్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ బొజ్జ గణపయ్య పూజలందుకోనున్నారు. వీటితో పాటు పట్టణంలోని ప్రతి అపార్ట్‌మెంట్‌లోనూ, చిన్నా, పెద్ద కూడళ్లలో పెద్దఎత్తున చవితి పందిళ్లను ఏర్పాటు చేశారు. స్వామికి ప్రీతిపాత్రమైన పత్రి కొనుగోలు చేసేందుకు భక్తులు రాకతో గడియార స్తంభం సెంటర్, స్టేషన్‌రోడ్డు, శివుడి బొమ్మ సెంటర్‌లు కిటకిటలాడాయి. కాగా, పట్టణంలోని గణనాథుల తయారీ కేంద్రాల నుంచి గ్రామాలకు విగ్రహాలను తరలిస్తున్నారు. ట్రాక్టర్లు, ఆటోలు, మినీ లారీలలో వచ్చిన చవితి పందిర్ల నిర్వాహకులు వినాయక విగ్రహాలతో కోలాహలంగా తమ గ్రామాలకు వెళుతున్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించాం

- రాష్ట్ర మంత్రి విడదల రజిని
- గణపవరంలో గడప గడపకు మన ప్రభుత్వం



గణపవరంలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మంత్రి విడదల రజిని

నాదెండ్ల: ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని, అభివృద్ధిని దరి చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. గణపవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పశువుల ఆస్పత్రి నుంచి కాట్రువారి వీధి, సింగు వారి వీధి, కోంద్రువారివీధి, రాజులబజారు, పోలేరమ్మ గడి వరకు కార్యక్రమం కొనసాగింది. గడప గడపకు వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రుల ఆధునికీకరణ, ఫ్యామిలీ డాక్టర్ వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. జగనన్న ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని సగర్వంగా చెబుతున్నామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు గమనించి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి కెల్లంపల్లి సుందరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కాట్రు రమేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ మల్లెల రాజేశ్‌నాయుడు, కౌన్సిలర్లు తులం సుధాకర్, షేక్ ఆదంవలి, పిల్లి సాగర్‌బాబు, నాలుగో వార్డు ఇన్‌చార్జి కాటా వెంకటేశ్వర్లు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నన్నెబోయిన శ్రీనివాసరావు, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ బొప్పూడి రామారావు, జెడ్పీ స్కూల్ పీఎంసీ చైర్మన్ సూరా శంకరరెడ్డి, నాయకులు గాలి బుచ్చయ్య, పొందూరి వెంకటేశ్వరరావు, వజ్జా బ్రహ్మయ్య, కెల్లంపల్లి పుల్లారావు, కాట్రు రోశయ్య, కెల్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల ఘనత సీఎం వైఎస్ జగన్‌దే

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీకి చెందిన 20 కుటుంబాలు

రొంపిచర్ల: రాష్ట్రానికి ఒకే సచివాలయం ఉంటే ప్రతి గ్రామానికి సచివాలయం చొప్పున పదివేల సచివాలయాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని వీరవట్నంలో ఆదివారం రాత్రి నిర్వహించిన నూతన సర్పంచు కల్లం శివారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఇప్పటి వరకు రూ.11కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రూ.3.30కోట్లతో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్‌సెంటర్, సీసీ రోడ్లు నిర్మించినట్లు వివరించారు. మరో రూ.23 లక్షలతో నాడు- నేడు కింద పాఠశాలను ఆధునికీకరించామన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

గ్రామంలో రూ.1.5 కోట్లతో ప్రధాన రహదారిని విస్తరించినట్లు తెలిపారు. మరో రూ.2 కోట్లతో ఇరిగేషన్ లిఫ్ట్ పథకాన్ని పునరుద్ధరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు.

20 కుటుంబాలు పార్టీలో చేరిక

గ్రామంలోని గొల్లపూడి మంగారావు, బయ్యపు కొండలు ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు చెందిన వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. తొలుత రూ.42లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గద్దం వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు వాసుదేవరెడ్డి, కల్లం శివారెడ్డి, డీసీసీ బ్యాంకు డైరెక్టర్ వట్టికుంట అంజయ్య, తీయగూర నాగిరెడ్డి, కల్లం సత్యనారాయణ రెడ్డి, విజయభాస్కరరెడ్డి, పాలిమేర వెంకటరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, గుండాల వెంకటేష్, కామినేని ఆదెయ్య, అన్నెంపున్నారెడ్డి, కోడూరి వెంకటేశ్వరరెడ్డి, గాడిపర్తి సీతయ్య, పమ్మికోటిరెడ్డి, పోతులూరి సుబ్బారెడ్డి, చపారపు సంజీవరెడ్డి, ఎంపీడీఓ మాధ్యూబాబు, పంచాయతీరాజ్ జేఈ చైకం జగన్‌మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ అనుమతి తీసుకోవాలి

నరసరావుపేట: డివిజన్ పరిధిలో వినాయక మండపాలు పెట్టే వారందరూ పోలీస్‌శాఖ పర్మిషన్‌తో పాటు విద్యుత్ శాఖ పర్మిషన్ కూడా తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండపం ఉన్న స్టేజ్, విద్యుత్ పరికరాలన్నిటికీ తగిన ఎర్తింగ్ చేసుకొని విద్యుత్ వైర్లకు జాయింట్‌లు ఉంటే వాటికి తగిన ఇన్సులేషన్ చేసుకుని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీ వారిదేనని స్పష్టం చేశారు. మండపం వద్ద ప్రతి ఒక్క భక్తుడికి కరెంటు సంబంధించి ఎటువంటి హాని జరగకుండా చూసుకోవాలని, ఏదైనా ప్రమాదం జరిగితే కమిటీ వారే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలి

పట్టణ సీఐ సాంబశివరావు

వినుకొండ(నూజెండ్ల): వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటు, చవితి పందిళ్లు, మండపాల ఏర్పాటు చేసేవారు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని పట్టణ సీఐ సాంబశివరావు కోరారు. స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలవారికి వ్యతిరేకంగా నినాదాలు చేయరాదని, వారికి అసౌకర్యం కలిగించరాదన్నారు. రికార్డింగ్ డాన్స్‌ల మీద ప్రత్యేక దృష్టిసారించడం జరుగుతుందని, బేబి డ్యాన్స్ స్టేజ్ మీద స్త్రీలను తీసుకొచ్చి డాన్స్ వేయించడం జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడ ఉన్న డీజే సామగ్రిని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

శావల్యాపురం: వినాయక చవితి వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ తుళ్లూరి తిరుపతిరావు ఆదివారం కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కోరారు. విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి కోసం ఇచ్చే దరఖాస్తుతో పాటు ఐదుగురు అంతకంటే ఎక్కువ మందితో కమిటీగా ఏర్పడి దరఖాస్తుతో పాటు గ్రూపు ఫొటో సమగ్ర వివరాలు అందజేయాలన్నారు. విగ్రహాలు వద్ద వివాదస్పదంగా రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు ఉండరాదన్నారు. లైడు స్పీకర్లు వలన ప్రజలకు ఇబ్బందులు పడకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. వినాయక విగ్రహాలు పందిళ్లకు మైకులకు ఊరేగింపులకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ అంతరాయం వాటిల్లిరాదన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలకు తావులేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

వినుకొండ(నూజెండ్ల): బీజేపీ వినుకొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సృష్టికర్త విశ్వకర్మ జయంతితో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు స్థానిక విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు యార్లగడ్డ లెనిన్, ఆడిటర్ రాఘవులు, దేసు లక్ష్మీనారాయణ, గొడవర్తి సుజాత, మాజేటి ప్రవీణ పాల్గొన్నారు.

శావల్యాపురం: విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ విశ్వశాంతి యజ్ఞ వేడుకలు మండలంలోని బొందిలిపాలెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అడవి పేరంటాళ్లమ్మ దేవస్థానం ఆవరణలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు. తొలుత విశ్వకర్మ పతకాన్ని మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కంచర్ల సుబ్బారావు, వెల్లలచెరువు వీరభద్రచారి, బెజవాడ బ్రహ్మాచారి, పులుకూరి శ్రీనివాసరావు, పతకమూరి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో ..

నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఆదివారం విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఉద్యోగులు భగవాన్ విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు బంగారయ్య, అంకారావు పాల్గొన్నారు.

సత్రశాలలో బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి

సత్రశాల(రెంటచింతల): భక్తులు అత్యంత నియమనిష్టలతో పరమశివుడిని ఆరాధించి దాన ధర్మాలు చేస్తే శివ కేశవుల అనుగ్రహం లభిస్తుందని బనగానపల్లి బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి 8వ తరం వారసుడు వెంకటాద్రి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని సత్రశాలలో పురాతన శైవక్షేత్రమైన శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామిని దర్శించి ప్రధాన అర్చకులు చిట్టేలా శివశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులు పొందడానికి శ్రావణ, కార్తీక మాసాలలో ఆ మహాదేవుడిని పూజించాలన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

పెదకూరపాడు: అక్రమంగా తరలిస్తున్న తెలంగాణ మద్యం బాటిళ్లను అమరావతి మండలం ధరణికోట పవర్ ప్లాంట్ వద్ద ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ ఎస్ఐ ఫణికుమార్ వివరాల మేరకు.. శనివారం ఇంటిలిజెన్సీ అడిషన్ ఎస్పీ బృందం, పెదకూరపాడు ఎస్ఈబీ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా ధరణికోట గ్రామానికి చెందిన దామూలూరి వెంకట శివరావు తన ద్విచక్ర వాహనంపై తెలంగాణకు చెందిన సుమారు రూ.64వేలు విలువ చేసే 56 ఫుల్ బాటిళ్లు, 84 క్వార్టర్ బాటిళ్లను తరలిస్తుండగా పట్టుకున్నారు. నిందితుడు వెంకటశివరావుతో పాటు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రామాల్లో గణేష్ చతుర్థి సందడి



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఎమ్మెల్సీ జంగా



లిటిల్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ



గణపవరంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం


యడ్లపాడు: గ్రామాల్లో వినాయక చవితి సందడి నెలకొంది. ఆలయ ప్రాంగణాల్లో, వీధి కూడళ్లలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో గణనాథులు తరలివచ్చారు. సోమవారం గణపతి నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే మార్కెట్ కూడళ్లలో పత్రి విక్రయాలకు వ్యాపారులు సిద్ధం చేశారు. పూలు, పండ్లకు పండుగ గిరాకీ పెరిగింది. ఎక్కడిక్కడే భారీ వినాయకుడి విగ్రహాలను తీసుకువచ్చి ఉత్సవ కమిటీలు కొలువు దీర్చారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలే...

నియోజకవర్గంలోని యడ్లపాడు, నాదెండ్ల, చిలకలూరిపేట మండలాల్లో వినాయక చవితి వేడుకలు నిర్వహించే వారు విధిగా పోలీసు అనుమతుల్ని తీసుకోవాలని రూరల్ సీఐ వై.అచ్చయ్య కోరారు.

వినాయక మట్టి విగ్రహాల పంపిణీ

నరసరావుపేట ఈస్ట్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. శ్రీపాండురంగస్వామి ఆలయంలో వాసవి క్లబ్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్ పాల్గొని విగ్రహాలతో పాటు వినాయక వ్రతకల్పం పుస్తకాలను భక్తులకు అందచేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి వి.అనిల్ కుమార్, శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గణపవరంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహం

లిటిల్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో....

గడియార స్తంభం సెంటర్‌లో లిటిల్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు అందచేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యదర్శి మహమ్మద్ అలీ, కోశాధికారి రాజీవ్‌గుప్త పాల్గొన్నారు.

కొలువుదీరిన బొజ్జ గణపతి

నాదెండ్ల: వినాయక చవితిని పురస్కరించుకుని గణపవరంలో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో వినాయక చతుర్దశిని పురస్కరించుకుని ఐదడుగుల మట్టి వినాయకుని కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. కృష్ణా జిల్లా పెనుమలూరులో ప్రత్యేకంగా బంక మట్టి, కొబ్బరి పీచుతో తయారు చేయించిన విగ్రహాన్ని తీసుకొచ్చారు. పర్యావరణాన్ని కలుషితం చేయని రీతిలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం గ్రామంలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సోమవారం నుంచి ఐదు రోజులపాటూ ప్రత్యేక పూజలకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

పర్యావరణహితంగా వినాయక చవితి

వినుకొండ(నూజెండ్ల): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు భాగవతుల రవికుమార్, గజవల్లి నాగపవన్ కుమార్, కొలిశెట్టి సుబ్బారావు, భవనాసి సాంబశివరావు, గోనుగుంట్ల గంటారావు, రంగనాయకులు, అప్పలరాజా, తటవర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.